



# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం 06 జూన్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 09


నోటీసులు...

# డోంట్ కేర్!

## అమృత్ పనుల కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

- 60సీ నోటీసులకు సైతం స్పందన కరువు
- చేష్టలుడిగి చూస్తున్న కార్పోరేషన్ అధికారులు
- నేటికి 63 శాతమే పూర్తి.. మిగిలిన పనులు ఎన్నటికో
- సెప్టెంబర్ చివరివరకు గడువు పెంపు



కడప బ్యూరో - మేజర్ న్యూస్

అమృత్ పథకం కింద చేపట్టిన పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. పనులు ప్రారంభమై ఆరేళ్లు గడిచినా వాటిని పూర్తి చేయాలన్న యావ అధికారుల్లో లేదు. మొక్కుబడి సమీక్షలు.. గత ప్రభుత్వం పై నెపం నెట్టడంతోనే కాలం వెల్లదీస్తున్నారు. వాస్తవ పరిస్థితులను మభ్యపెడుతూ వివాదాలకు కారణమవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై పర్యవేక్షణ లేదు. ఫలితంగా గత ఆరు నెలల కాలంలో పనులు అడుగు కూడా ముందుకు పడలేదు. మార్చి 2025కు నాటికి పూర్తి చేయాల్సిన పనులు నేటికి 63 శాతం మాత్రమే పూర్తవ్వడంతో మరోసారి గడువు పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 2025 వరకు గడువు కోరుతూ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది.



కడప నగరంలో నాలుగు లక్షల పైగా జనాభా నివసిస్తున్నారు. ప్రస్తుతం 57.10 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్ పర్ డే) డిమాండుకుగాను 50.92 ఎంఎల్‌డీ సరఫరా అవుతున్నాయి. ఇంకా 6.18 ఎంఎల్‌డీ లోటు ఉంది. నీటి సరఫరాలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు రెండు, మూడు రోజులకొకసారి నీళ్లవ్వడం జరుగుతోంది. అయితే రానున్న రోజుల్లో నీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని అమృత్ 1.0 ఫేస్-1 కింద కడప తాగునీటి ...మిగతా 2పేజీలో

మొక్కల పెంపకం...

# వ్యక్తిగత బాధ్యత

- జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- వైవియూలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- డిఎఫ్ఓతో కలిసి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** మొక్కలను పెంచి పచ్చదనాన్ని పంచే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగానే కాకుండా వ్యక్తిగత బాధ్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. హరిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనలో భాగంగా జూన్ 5వ తేదీ నుండి జర్తీక మాసం వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వన మహోత్సవాన్ని గురువారం యోగివేమన యూనివర్సిటీ ప్రాంగణంలో శ్రీకారం చుట్టడం జరిగింది. జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వనమహోత్సవ ...మిగతా 2పేజీలో

ఆర్టీపీపీ ఫ్లైయాష్ రవాణా అవకతవకలపై

# ప్రతేక నిఘా



- ఫ్లయాష్ బూడిద అవకతలపై ప్రత్యేక దృష్టి
- రెన్యువల్ కోసం డబ్బులు వసూలు చేస్తున్నారని తేలితే అధికారిపై కఠిన చర్యలు
- బూడిద అవకతవకలపై ఒక్కరు ఫిర్యాదు చేసిన వెంటనే చర్యలు
- అర్టీపీపీ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు

**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** డాక్టర్ ఎంవిఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో నుంచి వెలబడుతున్న ఫ్లయాష్ బూడిద రవాణా విషయంలో గత కొంతకాలంగా జరుగుతున్న అవకతవకలపై ఆర్టీపిపీ ఉన్నతాధికారి ప్రత్యేక నిఘా ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం. అర్టీపిపి నుంచి వస్తున్న ఫ్లైయాష్ బూడిద కు భలే డిమాండ్ ఉంది. ఇక్కడ నుంచి సిమెంట్ పరిశ్రమలైన భారతి సిమెంట్ పరిశ్రమ, దాల్మియా సిమెంటు పరిశ్రమ, ఐసిఎల్ సిమెంట్ పరిశ్రమ, ఎల్ అండ్ టి సిమెంట్ లకు ఫ్లయాస్ బూడిద ట్యాంకర్ల టిప్పర్లు ద్వారా రవాణా జరుగుతుంటుంది. ఇందుకోసం ఆయా సిమెంట్ పరిశ్రమలు ఫ్లయాస్ బూడిదను గుర్తింపు మన పొందిన ట్రాన్స్పోర్ట్ యజమానుల ద్వారా రవాణా చేసుకుంటూ ఉంటారు. టిప్పర్ల ట్యాంకర్ల ద్వారా రవాణా అవుతున్న బూడిద బుకింగ్ కోసం ఇక్కడ ట్రాన్స్పోర్ట్ లు ఏర్పాటు చేసుకున్న కొందరు తమ హవాను ప్రదర్శిస్తున్నారని సమాచారం. వారికి ఫ్లయస్ బూడిద విభాగం కు సంబంధించి అధికారులు కూడా సహకారం అందిస్తున్నట్లు సమాచారం. ఇలాంటి ...మిగతా 2పేజీలో

యువరైతు...

# ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలించిన మాజీ డీసీఎం ఎస్. బి.అంజాద్ భాష

**ఖాజీపేట, మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండల పరిధిలోని దుంపలగట్టు గ్రామంలో గురువారం తెల్లవారుజామున రెడ్యం శివ లక్ష్మీనారాయణ రెడ్డి అనే యువరైతు ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. దీనికి కారణం పోలీసుల వేధింపులే అంటూ మృతుడి భార్య రెడ్యం సుభాషిణి పోలీసులపై ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే మృతుడు నారాయణరెడ్డి, భార్య సుభాషిణిలు జాతీయ రహదారి పైన దుంపలగట్టు గ్రామానికి వెళ్లే దారి వద్ద పూల దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. గత మే నెల ...మిగతా 2పేజీలో

### తాతిరెడ్డి పల్లె గ్రామంలో ఉరి వేసుకుని మృతి చెందిన శివారెడ్డి



5లో



### బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి డీఎస్పీ భావన

3లో

# నోటీసులకు డోంట్‌కేర్ !

(మొదటి పేజీ తరువాయి)

సరఫరా పథకం కోసం 43.82 కోట్ల రూపాయలు మంజూరుకాగా, 25.938 కోట్లు విడుదలైంది. కాగా, రూ.26.31 కోట్ల ఖర్చుతో 63 శాతం పనులే పూర్తయ్యాయి. 2018లో మొదలైన పనులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. జీపీఆర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సంస్థ పనుల్ని చేపట్టింది. ఒప్పందం ప్రకారం రెండేళ్లలో అంటే 2020, ఫిబ్రవరిలోగా పనులు పూర్తి చేయాలి. ఆ సంస్థ పనులు పూర్తి చేయకపోవడంతో అధికారులు గడువు పెంచుతూ వచ్చారు. వాస్తవానికి ఇప్పటి వరకు పెంచిన గడువు మేరకు 2025 మార్చి నాటికి పనులను పూర్తి చేయాల్సి వుంది. కానీ పనులు ముందుకు సాగటం లేదు. తాజాగా ఐదోసారి గడువు పెంచుతూ 2025 సెప్టెంబర్ వరకు గడువు పొడిగించారు. అప్పటికైనా పనులు పూర్తి చేస్తారన్న నమ్మకం ఏ కోశానా కనిపించటం లేదు. కడప నగరపాలకపాలక సంస్థ అధికార యంత్రాంగం కూడా ఏమాత్రం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి కడప నగరంలోని ప్రతి పౌరుడికీ ప్రతిరోజూ 135 లీటర్ల మంచినీటిని సరఫరా చేయాలన్నది అమృత్ పథకం లక్ష్యం. ఇందులో భాగంగా పెన్నానది నుంచి గ్రావిటీ పంపింగ్ మెయిన్ 3.1 కిలోమీటర్ల మేర వేయాల్సి ఉంది. అయితే 60 మీటర్ల మేర ఇంకా పెండింగ్‌లో ఉంది. ఒక కిలోమీటరు మాత్రమే పైప్ లైన్ పరీక్షించినట్లు తెలుస్తోంది. 9.9 కిలో మీటర్ల గ్రావిటీ లైన్ వేయాల్సి ఉండగా, 7.70 కిలోమీటర్లు పూర్తి చేశారని అధికారులు చెబుతున్నారు. అందులో కేవలం 700 మీటర్ల లైన్ మాత్రమే పరీక్షించారు. నాలుగు కిలోమీటర్ల మెయిన్ పంపింగ్ దాదాపు పూర్తి చేశారు. అయితే ఇప్పటివరకు పరీక్షలు మాత్రం నిర్వహించలేదు. పైప్ లైన్ పరీక్షలు పూర్తి చేయకుండా పైపుల ద్వారా నీటిని సరఫరా చేయటం సాధ్యం కాదు. ఈ పని నిర్వహణలో అధికారులు, కాంట్రాక్టర్లు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇక కడప నగరంలోని 6 ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించాల్సి ఉంది. అవి ఇంతవరకు పూర్తి కాలేదు. అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. పట్టణ సమీపంలోని తిలక్‌నగర్‌లో 2000 కేఎల్, చిన్నచౌకు పోలీస్ స్టేషన్ వద్ద 1000 కేఎల్ సామర్థ్యం గల రెండు ట్యాంకుల నిర్మాణ పనులు ఇప్పటికీ ప్రారంభమే కాలేదని తెలుస్తోంది. పాతకడప, శంకరాపురం కాలనీ, ప్రకాశ్ నగర్, ప్రభుత్వ యునాని వైద్యశాలల వద్ద నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం 90 శాతం మేర పూర్త య్యాయి. మిగిలిన పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఈ ట్యాంకుల నుంచి నివాస ప్రాంతాల్లోకి మంచినీటిని పంపింగ్ చేయడానికి 59 కిలోమీటర్ల డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ వేయాల్సి ఉండగా, 57 కిలోమీటర్ల మేర పనులు పూర్తయ్యాయి. రెండు కిలోమీటర్ల మేర పనులు పెండింగ్ లో ఉన్నాయి. పూర్తయిన పైప్ లైన్‌కు సంబంధించి పరీక్షలు కూడా నిర్వహించలేదు. పెన్నానది నుంచి వచ్చే పైప్‌లైన్ల ద్వారా ఓవర్ హెడ్ ట్యాంకులను నింపి అక్కడ నుంచి ప్రత్యేక డిస్ట్రిబ్యూషన్ లైన్లను వేసి నగరంలోని ప్రతి ఇంటికీ మంచినీటి కనెక్షన్ ఇచ్చి నీటిని సరఫరా చేయాలన్నది పథకం లక్ష్యం. కానీ నేటికీ 63 శాతం పనులు మాత్రమే పూర్తయినట్లు తెలుస్తోంది.

**కొరబడిన అధికారుల పర్యవేక్షణ..**

2018 సంవత్సరంలో ప్రారంభమైన పనులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయడం లేదని చెబుతున్న అధికారులు లోపం ఎక్కడుందో గుర్తించడం లేదు. క్షేత్ర స్థాయిలో పనులు ఎందుకు ముందుకు సాగటం లేదో పరిశీలించటం లేదు. కార్పొరేషన్ అధికారులు ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వడం లేదని తెలుస్తోంది. పనులు ప్రారంభమై ఆరేళ్లు గడుస్తున్న ఎందుకు పూర్తి చేయడం లేదో అధికారులు స్పష్టం చేయడం లేదు. అమృత్ 1.0 ఫేస్-1 కింద ఈ పథకం కోసం రూ. 43.82 కోట్లు మంజూరు అయింది. కేంద్ర నిధులు కావటంతో సకాలంలోనే విడుదల అయ్యే అవకాశం. రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదలలోనే కొంత జాప్యం జరిగిందనే వాదన లేకపోలేదు. ఫలితంగానే పనులు పూర్తి కావడంలో ఆలస్యమైందని తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రస్తుత సంవత్సరం మార్చి నాటికే పూర్తి చేయాల్సిన పనులు పూర్తికాకపోవడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. కాంట్రాక్టర్‌కు పనులను పూర్తి చేయాలని చెబుతూ గడువు పెంచుకుంటూ పోతున్నారు తప్ప వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. మరోసారి నోటీసులు ఇస్తామని చెబుతున్న అధికారులు ఐదోసారి గడువు పెంచేందుకు సంకల్పించారు. ఈ ఏడాది సెప్టెంబర్ వరకు గడువు పొడిగించాలని కోరుతూ కార్పొరేషన్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది. ఆరేళ్ళ కాలంలో 63 శాతం మాత్రమే పనులు చేసిన కాంట్రాక్టర్ మరో ఆరునెలల్లో మిగిలిన 37 శాతం పనులు పూర్తి చేస్తారన్న నమ్మకం కనిపించటం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుని పనులు పూర్తయ్యేలా చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

**కాంట్రాక్టర్‌కు నోటీసులు..**

మిగిలిన పనులు పూర్తి చేయాలని కార్పొరేషన్ అధికారులు కాంట్రాక్టు సంస్థకు ఇటీవల నోటీసులు ఇచ్చినట్ల తెలుస్తోంది. అయితే ఆ సంస్థ ప్రతినిధుల నుంచి స్పందన లేదు. చివరకు 60సీ కింద నోటీసులిచ్చినట్లు తెలుస్తోంది. ఈ నోటీసులకు సమాధానం ఇవ్వకపోతే కఠినచర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. సంప్రదించేందుకు కూడా కాంట్రాక్టు సంస్థ అవకాశం ఇవ్వలేదని, పరిస్థితి ఇదేవిధంగా కొనసాగితే చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

# మొక్కల పెంపకం.. వ్యక్తిగత బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, గౌరవ అతిథులుగా డిఎఫ్ఓ వినీత్ కుమార్ (టెరిటోరియల్), డిఎఫ్ఓ (సామాజిక వన్య అటవీ సంరక్షణ), కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, వైవియూ రిజిస్ట్రార్ పద్మ, డ్వామా పీడి అదిశేషారెడ్డి, డిపివో రాజ్యలక్ష్మిలు హాజరై వారి పేర్లతో కేటాయించిన స్థలంలో అడవి జాతి మొక్కలు నాటి 'హరితాంధ్ర ప్రదేశ్' లక్ష్య సాధనకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రకృతి తల్లిలాంటిదని, ప్రకృతికి ప్రాణాదారం అయిన చెట్లు ప్రాణికోటికి ప్రాణాదారం అని.. మొక్కల యొక్క విశిష్టతను క్షుణ్ణంగా తెలియజేశారు. పర్యావరణం పరంగా గతంలో జరిగిన నష్టాలను పూరించే దిశగా ఈ తరం యువత సమాజాన్ని పునర్నిర్మించాలని పిలుపునిచ్చారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలో కృత్రిమ ఆక్సిజన్ ను వేలాది రూపాయలు చెల్లించి ఎన్నో అవస్థలు పడిన పరిస్థితులను గుర్తు చేశారు. హరితాంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతి ఇల్లు, ప్రతీ ఊరూ పచ్చదనంతో సింగారిద్దామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖతో కలిసి జూన్ 5 పర్యావరణ దినోత్సవం రోజు నుండి వచ్చే కార్తీక మాసం వరకు వర్షాలు విరివిగా కురిసే సీజన్ కావడంతో ఈ వన మహోత్సవం నిర్వహించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క కోటి మొక్కలను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో మన జిల్లాలో దాదాపు 4 కోట్ల మొక్కలను నాటే లక్ష్యం నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ.. తమ చుట్టూ వున్న పరిసరాలను పచ్చదనంతో నింపాలని ఆయన ఆకాంక్షించారు.

**అటవీ విస్తీర్ణాన్ని 50 శాతం పెంచేందుకు కృషి...**

డిఎఫ్ఓ వినీత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా విస్తీర్ణంలో అడవులు 33 శాతం విస్తరించి ఉన్నాయని, అటవీ విస్తీర్ణంలో జిల్లా అగ్రస్థానంలో ఉందన్నారు. ప్రస్తుతం అడవుల్లో 28.47శాతం ఉన్న పచ్చదనాన్ని 33శాతం శాతంకు పెంచేందుకు సామాజిక అడవుల పెంపకం ద్వారా, గ్రామీణ ఉపాధి హామీ పథకం భాగస్వామ్యంతో ప్రజలకు ఓ వైపు ఉపాధి కల్పిస్తూనే.. పచ్చదనాన్ని పెంచడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం చేపట్టే వనమహోత్సవం ద్వారా.. జిల్లాలో 4 లక్షలకు మించి విస్తృతంగా మొక్కలు నాటి 33 శాతం ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 50 శాతంకు పెంచేందుకు కృషి చేస్తాం అన్నారు.

**హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రతిజ్ఞ**

అనంతరం వనమహోత్సవం సందర్భంగా.. జిల్లా అటవీశాఖ వారు హరితాంధ్ర ప్రదేశ్ సాధనకు పచ్చని చెట్లే ప్రగతికి సోపాన మార్గాలని గుర్తెరిగి..




ప్రకృతి సమతుల్యతలకు అనుగుణంగా ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగ పరుస్తాం. వనాలను నరకబోము.. నరకనివ్వము. ప్రతి ఇంటా, ప్రతి ఊరా.. విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తామని.. కార్యక్రమానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులతో ప్రతిజ చేయించారు. కార్యక్రమానికి ముందుగా గౌరవ, ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం గావించగా అనంతరం "స్థానిక అటవీ పునరుద్ధరణ పథకం-2025" ద్వారా యోగివేమన యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన "యోగి వనం" ను జిల్లా కలెక్టర్, డిఎఫ్ఓ లు ప్రారంభించారు. అనంతరం అటవీ శాఖ వారు జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల్ని తెలియజేసే ఛాయాచిత్రాల గ్యాలరీనీ జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో విశిష్టమైన సేవలు అందించిన మధుసూదన్ రెడ్డి. (బోటనీ ప్రొఫ్రీసర్), అంకాల్, మునెయ్య, ద్వారకా నాథరెడ్డి, లక్ష్మీరెడ్డి లు సమాజ హితం కోసం చేసిన సేవలను ప్రశంసిస్తూ వారికి అవార్డులను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్శిటీ, అటవీశాఖ, డ్వామా, రెవెన్యూ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరుల పాల్గొన్నారు.

# ఆర్టీపీపీ ఫ్లయాష్ రవాణా అవతవకలపై ప్రత్యేక నిఘా

(మొదటి పేజీ తరువాయి)

అవకతవకలపై ఆర్టిపిపి ఉన్నత అధికారి ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలుస్తోంది.

**రెన్యువల్ కోసం తిప్పలు..**

ఫ్లయాష్ బుడదకు వచ్చే ట్రాన్స్‌పోర్టులకు సంబంధించి వాహనాలు రెన్యువల్ కోసం ఆయా ట్రాన్స్‌పోర్టు యజమానులు నానా తిప్పలు పడుతున్నారు. రెన్యువల్ కావాలంటే ఆ అధికారికి వేలల్లో డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి ఇప్పుడు ఇక్కడ ఆర్టీపీపీలో వచ్చిందని కొందరు ట్రాన్స్పోర్ట్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .ఇది వరకే కొందరు ట్రాన్స్పోర్ట్ యజమానులు అర్టీపీపీ సీఈని కలిసి వారి బాధను తెలుపుకున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లిన తమ పని తామే అన్నట్టుగా గుట్టు చప్పుడు చేస్తున్నారని తెలుస్తోంది.

**తమ దృష్టికి తెస్తే అధికారులపై చర్యలు- అర్టిపిపి సీఈ**



అర్టిపిపి ఫ్లయాష్ బూడిద రవాణాలో జరుగుతున్న అవకతవకలపై అర్టిపీపీ సీఈ వాస్తుదేవరావు స్పందించారు. గురువారం ఆయన తన చాంబర్లో మాట్లాడుతూ బూడిద రవాణాకు సంబంధించి రెన్యువల్ కోసం ఏ అధికారైన అవతవకలకు పాల్పడుతున్నట్లు తెలిస్తే, తన దృష్టికి తీసుకొస్తే వెంటనే ఆధికారిపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు . అయితే ఇది వరకే కొందరు ట్రాన్స్పోర్ట్ ఈ విషయంపై తన దృష్టికి తెచ్చారని దీనిపైన ప్రత్యేక నిఘా కూడా ఏర్పాటు చేశామని ఆయన స్పష్టం చేశారు.

# యువరైతు ఆత్మహత



ఆరవ తేదీన మృతుడు చెముళ్లపల్లి పరిసరప్రాంతాల్లో పేకాట ఆడుతూ గంజాయి అమ్మకాలు చేస్తున్నారనే కారణంతో మృతునితో పాటు తొమ్మిది మంది పైన ఖాజీపేట సీఐ కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. వారం రోజుల కిందట వారందరూ బెయిల్ పైన విడుదల అయివచ్చారు. మృతుని భార్య సుభాషిణి కథనం ప్రకారం నా భర్త బెయిల్ మీద విడుదల అయినప్పటినుండి ముభావంగా ఉంటూ ఎవరితో కలవకుండా మాట్లాడకుండా ఉండగా నా భర్తను ఎందుకు అలా ఉన్నావు అని ఒత్తి ఒత్తి నేను అడగగా నా భర్త శరీరం మీదున్న దెబ్బలని చూపిస్తూ బోరున విలపిస్తూ నామీద పోలీస్ వారు గంజాయి కేసు అనే తప్పుడు కేసును పెట్టి జైలుకు పంపించారు ఈ అవమాన భారాన్ని బంధువుల దగ్గర ఊర్లో వారి దగ్గర స్నేహితుల దగ్గర తట్టుకోలేకుండా ఉన్నాను దీనికంటే చనిపోవడమే మంచిది అని బాధపడగా మేము సర్ది చెప్పాము. నిన్న రాత్రి 10:30కు ఇంటి వద్ద నుండి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిపోయారు 12:30 అవుతా ఉన్నా ఇంకా ఇంటికి రాకపోవడంతో భయపడి బంధువులకు తెలియజేసి అందరము కలిసి వెతకగా పుష్పగిరికి పోయే దారి నందు రోడ్డు పక్కన ఉన్న ఒక ట్రాన్స్‌ఫార్మర్ పట్టుకొని ఉన్నాడు వెంటనే విద్యుత్తు ఆపివేయించి వైరు నుండి తప్పించి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నారు. నా భర్త మరణానికి ఖాజీపేట సిఐ మరియు ఇతర పోలీసులే కారణమని ఆరోపించి కడప రిమ్స్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసింది. కాగా మృతునికి ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారు.

**సీఐ వివరణ**

జరిగిన ఘటనపై సీఐ మోహన్‌ను సూర్య వివరణ కోరగా నారాయణ రెడ్డి ఆత్మహత్య చేసుకోవటం బాధాకరం అనీ గతనెల మే నెలలో మృతునితో పాటు తొమ్మిది మంది పేకాట ఆడుతూ గంజాయి అమ్మకాలు చేస్తుండగా పట్టుకున్నామనీ రెవిన్యూ అధికారుల సమక్షంలో ఘటనా స్థలంలో దొరికిన గంజాయి, పేకముక్కలని రెవిన్యూ అధికారుల సమక్షంలోనే సీజ్ చేసి కోర్టుకి పంపామనీ నిందితునిగా ఉన్న మృతున్ని తాము కొట్టలేదనీ చట్టప్రకారమే నిందితుల పైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**మృతదేహాన్ని పరిశీలించిన మాజీ డీసీఎం ఎస్. బి.అంజాద్ భాష**

గత ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చాడని టిడిపి నాయకుల ఒత్తిడితో లక్ష్మీనారాయణ రెడ్డి పైన పోలీసులు గంజాయి కేసు నమోదు చేశారని, అందువల్ల మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని మాజీ డీసీఎం ఎస్. బి.అంజాద్ భాష ఆరోపించారు. కడప రిమ్స్‌లోని లక్ష్మీనారాయణ రెడ్డి మృతదేహాన్ని ఆయన పరిశీలించారు. ఈ విషయాన్ని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైయస్ జగన్ దృష్టికి తీసుకెళ్తానన్న అంజాద్ భాష తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతకుముందు వైసీపీ జిల్లా అధ్యక్షుడు పి రవీంద్రనాథ్ రెడ్డి కూడా లక్ష్మీనారాయణ రెడ్డి మృతదేహాన్ని సందర్శించారు.

# పర్యావరణ పరిరక్షణ పాటించండి

## మునిసిపల్ చైర్ పర్సన్ మార్పురి మేరి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం నగర ప్రజలు పట్టణ కాలుశ్య నివారణ కోసం పట్టణ ప్రజలు పర్యావరణ పరిరక్షణ తప్పకుండ పాటించవలసినదిగా మునిసిపల్ చైర్ పర్సన్ మార్పురి.మేరీ తెలియజేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్బంగా నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమములో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించవలసినదిగా ఆమె కోరారు. మునిసిపల్ కమిషనరు పగడాల.జగన్నాథ్ మాట్లాడుతూ కమలాపురం పట్టణ పరిధి నందు సుమారు 1000 మొక్కలు నాటుటకు ప్రణాళికలు రూపొందించామన్నారు , భవిషత్తులో పలు ప్రాంతములలో మొక్కలు నాటుతున్నట్లు వారు తెలియచేశారు .ఈ కార్యక్రమము నందు శానిటరీ ఇన్స్పెక్టర్ ,అసిస్టెంట్ ఇంజినీర్ , సి ఓ లు , ఆర్పీలు మరియు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయం చేయాలంటూ ఎర్రగుంట్ల ఐసిఎల్ వద్ద కార్మికులు బైఠాయింపు



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల ఐసిఎల్ అండ్ అల్ట్రాటెక్ కంపెనీ లిమిటెడ్ ఫ్యాక్టరీ వద్ద అందులో పనిచేసే కార్మికులు తమకు న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నిరసన, ర్యాలీ చేసి ఫ్యాక్టరీ ప్రధాన గేటు వద్ద గురువారం సాయంత్రం బైఠాయించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కార్మికుల పట్ల ఎర్రగుంట్ల ఇండియా సిమెంట్ , అల్ట్రాటెక్ కంపెనీ నిరంకుశ ధోరణిలో మండి వైఖరితో వ్యవహరిస్తుందన్నారు. ఈ ఫ్యాక్టరీలో ఎర్రగుంట్ల పరిసర గ్రామాల లో గానే ఉద్యోగ అవకాశాలు కల్పించలేదన్నారు. విద్య వైద్య సదుపాయాలు కల్పించలేదని వారు వాపోయారు. ఫ్యాక్టరీ ద్వారా వస్తున్న పొల్యూషన్ వ్యాపించడం వల్ల గ్రామాల గ్రామాలలో క్యాన్సర్, కిడ్నీ వ్యాధులు అధికమైనయున్నారు. సీమెంట్ ఉత్పత్తికి ఉపయోగించే రాయి కోసం మైనింగ్లో అధిక లోతు తీయడం వలన నివాసం ఉండే ఇల్లు అనే నెరలు చీలుతున్నాయన్నారు. ఫ్యాక్టరీ ద్వారా వస్తున్న సి ఎస్ ఆర్ నిధులను చుట్టుపక్క గ్రామాలకు కల్పించలేదన్నారు. ఫ్యాక్టరీలో పని చేస్తున్న కార్మికులకు గ్రేడ్లు, ఇంక్రిమెంట్లు ఇవ్వలేదన్నారు. కరోనా సమయంలో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులను అర్ధాంతరంగా తీసివేయడం జరిగిందని వారు ధ్వజమెత్తారు. కార్మిక సమస్యల పరిష్కరించకపోతే ఫ్యాక్టరీ ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. సాయంత్రం పెద్ద ఎత్తున కార్మికులందరూ ఫ్యాక్టరీ వద్దకు ర్యాలీగా చేరుకున్నారు. అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# పర్యావరణాన్ని కాపాడాలంటే పెద్ద ఎత్తున మొక్కల పంపిణీ



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పర్లపాడు గ్రామంలో రాజా గ్రీన్ యోగా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వివిధ రకాల మొక్కలను పంపిణీ చేశారు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడే లక్ష్యంగా చుట్టుపక్కల గ్రామ ప్రజలకువేలాదిగా మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. అందులో పండ్ల మొక్కలు సపోటా చీని పనస నేరేడు మామిడి కొబ్బరి దానిమ్మ స్టార్ ఫ్రూట్ ఆపిల్ చెర్రీపూల మొక్కలకు సంబంధించి గులాబీ చామంతి మందారం క్రోటాన్స్ తదితర మొక్కలను ఉచితంగా అందించారు ఇక్కడికి వచ్చిన ఆయా గ్రామ ప్రజలకు మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు చేశారు

# బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : డీఎస్పీ భావన



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణ ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ పూతి భావన ఒక ప్రకటనలో సూచించారు. పండుగ సంధర్భంగా వివాదాలకు తావు తీసే ఎలాంటి చర్యలకు పాల్పడరాదని, గోవులు లేగ దూడల వధకు పాల్పడరాదని, మాంస వ్యర్థాలను రోడ్లపై, వీధులలో వేయకుండా ఊరికి దూరంగా పారా వేసి పారిశుధ్యాన్ని పాటించాలని వివరించారు. ఎలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు, ప్రసంగాలు చేయరాదని తెలిపారు. సోషల్ మీడియాలో ఎలాంటి అభ్యంతరకర పోస్ట్‌లు పెట్టరాదని, మత సామరస్యానికి భంగం కలిగించే చర్యలకు ఎవరు పాల్పడినా బిఎన్ఎస్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజి చట్టం ౨2000 మేరకు కఠిన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఆవుల అక్రమ రవాణా నిరోధించుటకు చెక్ పోస్ట్‌లు మరియు శాంతి భద్రతలు పర్య వేక్షణకు ప్రొద్దుటూరు ప్రాంతములో పికెట్లు ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. పండుగ రోజు ట్రాఫిక్ ఆంక్షల ను పాటించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించాలని కోరారు. పోలీసుల సూచనలు పాటించి శాంతి భద్రతల నిర్వహణలో సహకరిస్తూ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

# జేవివి ఆధ్వర్యంలో జూన్ 10 నుంచి కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కి ఉచిత కోచింగ్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఎపి హైకోర్టు, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎస్.ఎస్.సి సెలక్షన్ పోస్ట్స్, ఆర్.ఆర్.బి గ్రూప్ డి, ఎన్.టి.పి.సి ఉద్యోగాలకు ఉచిత కోచింగ్‌ని జూన్ 10వ తేదీ నుంచి ఇవ్వనున్నట్లు జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జెవివి ప్రధాన కార్యదర్శి సునీత తెలిపారు. ఈ సందర్భంగా వారు జెవివి ఆఫీసు నందు పోస్టర్ రిలీజ్ చేశారు. కోచింగ్‌కి రాదలచిన వారు 9705333305 ఫోన్ చేసి పేర్లు రిజిస్టర్ చేసుకోవాలని తెలియజేశారు. అనుభవజ్ఞులైన టీచింగ్ ఫ్యాకల్టీతో కోచింగ్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలియజేశారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జెవివి ఉపాధ్యక్షులు వేంపల్లి రాజశేఖర్, అనంతకృష్ణ, అంజిరెడ్డి, గాయత్రి, హరికేశవ్, భువన్, హైమవతి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయరామిరెడ్డి తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కళాశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మొక్కలు నాటడం, వాతావరణ కాలుష్యం తగ్గించే మార్గాలను అన్వేషించాలని వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం వలన పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ కె.వి. రమణయ్య, అధ్యాపకులు జయ చంద్రారెడ్డి, నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ సౌజన్య, షఫీవుల్లా, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# చిలంకూర్ ఐసిఎల్ ఫ్యాక్టరీలో మొక్కలు నాటిన జమ్మలమడుగు ఆర్డిఓ



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో ఉన్న ఐసిఎల్ సిమెంట్ కర్మాగారంలో జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఈ ఫ్యాక్టరీలో 500 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పర్యావరణ పరిరక్షణపై వివరించారు. ఈ కార్యక్రమంలో చిలంకూర్ ఐసిఎల్ ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం , హెచ్ఆర్ నాగిరెడ్డి లతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

**ఎర్రగుంట్లలో..**

అలాగే ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శేషఫణి సుందరయ్య నగర్ కాలనీకి వెళ్లే రహదారి వెంబడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పెంచి పోషించాలని దానివల్ల కాలుష్య నియంత్రణ చేయచ్చు ఆయన సూచించారు. చిలమకూరు గ్రామంలో ఎంపీడీవో వెంకటరమణ పర్యావరణం పరిరక్షణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాడు.

# రాణి తిరుమల దేవి డిగ్రీ కాలేజీలో మొక్కలు నాటిన కరస్పాండెంట్




**ప్రొద్దుటూరు,మేజర్‌న్యూస్:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం కరస్పాండెంట్ తరునేంద్ర శేఖర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొని కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, ప్రిన్సి పల్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరీక్షించడంలో ప్రతి ఒక్కరు భాగస్వా ములు కావాలని అందుకు ఎక్కువ మోతాదులో మొక్కలు నాటి పర్యా వరణాన్ని పరీక్షించడానికి కృషి చేయాలని అందుకు విద్యార్థులు అందరూ ముందుండాలని తెలియజేశారు.

# వెటర్నరీ కళాశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయతీ లోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ వృక్షార్పణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డాక్టర్ ఇందిర, అధ్యాపకులు దిలీప్, సాయి కృష్ణ, రాజేష్, వివేక్, తమ్మిరాజు, కరుణ, శ్రీవాణి, సుప్రియా, ఎన్ఎస్ఎస్ సేవకులు పాల్గొన్నారు.

# వెటర్నరీ కళాశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని గోపవరం పంచాయతీ లోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ వృక్షార్పణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డాక్టర్ ఇందిర, అధ్యాపకులు దిలీప్, సాయి కృష్ణ, రాజేష్, వివేక్, తమ్మిరాజు, కరుణ, శ్రీవాణి, సుప్రియా, ఎన్ఎస్ఎస్ సేవకులు పాల్గొన్నారు.



# కోర్టు ఆవరణంలో మొక్కలను నాటిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని



**కడప లీగల్-మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశానుసారంగా కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని "ప్రపంచ పర్యావరణం దినోత్సవం" సందర్భంగా కోర్టు ఆవరణ లో గురువారం మొక్కలు నాటడం జరిగినది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ 2025, ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంచార్జ్ నాల్గవ అదనపు జిల్లా న్యాయమూర్తి కే.సత్య కుమారి, గౌరవ ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.రమేష్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గౌరవ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్, గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రతిషకుమారి, గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కె.భార్గవి, గౌరవ మూడవ అదుపు జూనియర్ సివిల్ జడ్జ్ జి.విజయలక్ష్మి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీదేవి మరియు న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల ఈద్గా ప్రహరీ గోడ ను ప్రారంభించిన ఎమ్మెల్సీ

### 11 లక్షల నిధులతో నిర్మించిన ప్రహరీ గోడ నిర్మాణం



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం, రంగసముద్రం పంచాయతీ పరిధిలోని మహబూబ్‌నగర్ కాలనీలో ఉన్న ఈద్గా కాంపౌండ్ చాలా సంవత్సరాల నుండి అపరిశుభ్రంగా ఉండేది. ముస్లింలు సంవత్సరంలో రంజాన్, బక్రీద్ పండుగలను ఈద్గాలో ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈద్గా ప్రాంగణం అభివృద్ధి చెందకపోవడంపై మైనార్టీ సోదరులు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.విషయాన్ని గమనించిన గోవిందరెడ్డి తక్షణమే స్పందించి, ఈద్గా కాంపౌండ్ అభివృద్ధి కోసం రూ. 11 లక్షల నిధులను మంజూరు చేయించారు. జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష సమన్వయంతో నూతనంగా కాంపౌండ్ వాల్ నిర్మించబడింది. ఈద్గా ప్రహరీ గోడ నిర్మాణ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డికి ముస్లిం సోదరులు ధన్యవాదాలు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ పంచాయతీ రాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ సీఎం భాష, జడ్పిటిసి సభ్యుడు ముత్యాల ప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాశ్ రెడ్డి, వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, ఎంపీటీసీలు ఇషాక్, మహబూబ్ పీర, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ (మనీ), వార్డు మెంబర్లు హుస్సేన్ పీరా, తులసి సురేష్, సెల్ పాయింట్ భాష జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రమాణస్వీకారం

### పెంచికలపాటి రత్నమ్మ, వి. వెంకటరమణయ్య, జెస్టాది ఆశీర్వాదం



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ముగ్గురు టిడిపి నాయకులకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవులు లభించాయి. మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం శుక్రవారం జరుగుతున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. మైదుకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవులు పొందిన వారిలో కృష్ణం పల్లె మాజీ సర్పంచ్ వడ్ల వెంకటరమణయ్య, దువ్వూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పెంచికలపాటి వెంకటసుబ్బయ్య భార్య పెంచికలపాటి రత్తమ్మ, దువ్వూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి నాయకులు జెస్టాది ఆశీర్వాదంలను ప్రభుత్వం నియమించింది. వీరు ముగ్గురు మైదుకూరులో ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు వారు తెలిపారు. తమకు మైదుకూరు మార్కెట్ కమిటీలో డైరెక్టర్ పదవులు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డికి, పలువురు మండల టిడిపి నాయకులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సతీష్ రెడ్డిని కలిసిన మాజీ డిప్యూటీ సీఎం



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సతీష్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష కలిశారు. వేంపల్లెలోని తన స్వగృహంలో ఉన్న వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డిని కలిసేందుకు మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష గురువారం వేంపల్లెకు తన అనుచరులతో కలిసి విచ్చేశారు. అనంతరం జిల్లాలో ఉన్న రాజకీయంపై సతీష్ రెడ్డితో అంజాద్ భాష సుదీర్ఘంగా చర్చించారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి గట్టిగా తీసుకుపోయేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని అంజాద్ భాషకు సతీష్ రెడ్డి కోరడం జరిగింది. ముస్లిం మైనార్టీలకు కూడా కూటమి ప్రభుత్వం ఎలాంటి ప్రయోజనాలు చేపట్టలేదని ఆ విషయాన్ని కూడా ముస్లిం మైనార్టీలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ పార్టీకి ప్రజల్లో అభిమానం అనేది తగ్గలేదని దీనికి కారణం వెన్నుపోటు దినం రోజు జరిగిన ర్యాలీనే నిదర్శనమని మైనార్టీ నేతలతో సతీష్ రెడ్డి అన్నారు. అనంతరం సతీష్ కుమార్ రెడ్డికి అంజాద్ భాష తన బంధువుల పెళ్లికి హాజరుకావాలని పెళ్లి పత్రికను అందజేశారు. సతీష్ రెడ్డిని కలిసిన వారిలో కడప కార్పొరేటర్లు మహమ్మద్ షఫీ, అజ్మతుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తోటా కృష్ణ, వేంపల్లె మండల వైసీపీ ఉపాధ్యక్షుడు మునీర్, షేక్షావలి, మాజీ ఉప సర్పంచ్ మునీర్, బాబా షరీఫ్, షామీర్ పాల్గొన్నారు.

# పర్యావరణం కోసం మొక్కలను నాటాలి




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పర్యావరణం కోసం ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద మొక్కలను నాటాలని ఎపిఓ పార్వతి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లోని గ్రామ సచివాలయాల వద్ద పంచాయితీ కార్యదర్శులు, వేంపల్లెలోని ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద ఎపిఓ పార్వతి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువగా మొక్కలు నాటడం వలన కాలుష్యం కూడా లేకుండా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. పెద్ద పెద్ద చెట్లు ఉంటే వర్షాలు కూడా సకాలంలో కురుస్తాయన్నారు. కాబట్టి మొక్కలను ప్రతి ఇంటి వద్ద నాటి కాలుష్యం లేకుండా చేయాలన్నారు. ప్రతి ఇంటి వద్ద పచ్చదనం అనేది ఉంటే ఆహ్లాద కరమైన వాతావరణం ఉండడం వలన ప్రజలకు ఎలాంటి వ్యాధులు కూడా సోకవు అన్నారు. గతంలో పల్లెల్లో పచ్చదనంగా ఉండేవని ప్రస్తుతం ఆ పచ్చదనం అనేది గ్రామీణ ప్రాంతాల్లో కూడా కనపడడం లేదన్నారు. పచ్చదనం అనేది లేకపోవడంతో వేసవికాలంలో వడగాల్పులనేవి కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. పర్యావరణాన్ని రక్షించి భవిష్యత్ తరాలకు కాపాడేందుకు మొక్కలను నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో గంగిరెడ్డి, ఉపాధి హామీ పథకం సిబ్బందితోపాటు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను ముస్లింలు ప్రశాంతంగా జరుపుకోవాలి

### వేంపల్లె సీఐ టి.నరసింహులు



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** ముస్లింలు బక్రీద్ పండుగ ను ప్రశాంతంగా జరుపుకోవాలని వేంపల్లి సీఐ నరసింహులు పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగ నిర్వహించే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సీఐ పలు సూచనలు తెలియజేశారు. ఎస్ ఐ తిరుపాల్ నాయక్, రంగారావు లు మాట్లాడుతూ రాత్రి వేళల్లో చిన్న పిల్లలు అవగాహన లేకుండా రోడ్ల పైన తిరగడం చేస్తున్నారని ఈ విషయం లో తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె ఎస్ ఐ లు రంగారావు, తిరుపాల్ నాయక్, నాయకులు కొత్తూరు రెడ్డయ్య , సుష్మా, గాలి హరిప్రసాద్, మణి గోపాల్ రెడ్డి, హరీష్, ముత్యాల ఆంజనేయులు, లక్ష్మి రెడ్డి, రవి యాదవ్, అబ్దుల్ తదితర కుల పెద్దలు పాల్గొన్నారు.

# పిచ్చమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప నగర పరిధిలోని శివానంద పురంలోనీ పిచ్చమ్మ కుటుంబముకు, ఆమె ఇల్లు విషయంలో అన్యాయం, జరిగినది , కావున ఆ కుటుంబంకు వెంటనే పునరావాసం కల్పించి, న్యాయం చేయాలని డిఆర్ఓని కలిసిన ఎన్ఎస్‌యుఐ కడప జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు,మరియు అఖిల పక్షం నాయకులు, పాల్గొన్నారు.

# కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంచుకొంటే ఉజ్వల భవిష్యత్తు

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ప్రస్తుత పరిస్థితుల్లో కంప్యూటర్ లో పరిజ్ఞానం పెంచుకొంటేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రిటైర్డ్ ప్రిన్సిపాల్ నర్సింహులు తెలిపారు. గురువారం స్థానిక కడప రోడ్డులోని జ్యోతి కంప్యూటర్ సెంటర్ లో కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకా డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కోసం నామమాత్రపు రుసుముతో వేసవి సెలవుల్లో కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం సంతోషకరమని చెప్పారు. కవి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ సహకారంతో 40 మంది విద్యార్థులు కంప్యూటర్ లో శిక్షణ పొందడం జరిగిందని జ్యోతి కంప్యూటర్ సెంటర్ కరస్పాండెంట్ జ్యోతి తెలిపారు. పేద విద్యార్థులకు నామమాత్రంపు రుసుంతో జ్యోతి కంప్యూటర్ సెంటర్ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కంప్యూటర్ యుగంలో ప్రతి విద్యార్థికి కంప్యూటర్ పరిజ్ఞానం అనేది ఉండాలనే ఉద్దేశంతో సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం కంప్యూటర్ శిక్షణను దిగ్విజయంగా పూర్తి చేసిన విద్యార్థులకు



సర్టిఫికెట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎన్ఆర్ డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్ నాగేంద్ర, కవి డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ కరస్పాండెంట్ కవి వర ప్రసాద్, కంప్యూటర్ ఉపాధ్యాయుడు పఠాన్ అలీఖాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటాలి... వాటి సంరక్షణ కూడా చూడాలి

## – ఎంపీడీవో మహబూబ్ బీ



కలసపాడు మేజర్ న్యూస్ మొక్కలు నాటడంతోనే మన బాధ్యత తీరిపోయిందని అనుకోకుండా వాటి సంరక్షణ కూడా మనం చూసుకోవాలని ఎంపీడీవో మహబూబ్ బీ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎగువ తంబళ్లపల్లె సచివాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీడీవో మహబూబ్ బీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయ సిబ్బంది. ఉపాధి సిబ్బంది టిడిపి నాయకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు, నాటాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మానవుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతి వనరులను విచక్షణా రహితంగా వాడుకోవడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. మనం చేసే పనులే మన ఆరోగ్యాన్ని సూచిస్తాయన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ ముఖ్య లక్ష్యం పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం తగ్గింపు, సుస్థిర జీవనంపై ప్రజలలో అవగాహన కల్పించడమన్నారు. కాలుష్యం (గాలి, నీరు, భూమి), వాతావరణ మార్పులు (గ్లోబల్ వార్మింగ్), అడవుల నరికివేత, నీటి కొరత వంటి అనేక సమస్యలు జీవరాశి మనుగడకు ముప్పుగా పరిణమిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ దినోత్సవం పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గుర్తు చేస్తోందని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం కేవలం ఒక రోజు వేడుక కాదు, ఇది పర్యావరణం పట్ల మన బాధ్యతను నిరంతరం గుర్తు చేసే ఒక ముఖ్యమైన అవకాశమన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం మన గ్రహాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోందని, పర్యావరణ వ్యవస్థలు, శ్రేయస్సు వాతావరణానికి హాని కలిగిస్తుందని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నదులు మూసుకుపోతాయని, సముద్రాన్ని కలుషితం చేస్తాయని, వన్యప్రాణులను ప్రమాదంలో పడేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి ప్రపంచంలోని అన్ని దేశాలు ఒకే మాటపై ఉండాలన్నారు. కాబట్టి ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు ప్లాస్టిక్ కాలుష్యాన్ని శాశ్వతంగా ఓడిరచడానికి మనమందరం నిబద్ధత కలిగి ఉందామని పిలుపునిచ్చారు. పర్యవరణ పరిరక్షణ కోసం చెట్లు నాటడం, వాటిని సంరక్షించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పునర్వినియోగం రీసైక్లింగ్ చేయడం, నీటిని పొదుపుగా వాడటం, విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, ప్రజా రవాణాను ఉపయోగించడం లేదా సైక్లింగ్ చేయడం, వ్యర్థాలను సరిగ్గా పారవేయడం, సేంద్రీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం తదితర వాటిని మనం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక మండలంలో అన్ని సచివాలయ పరిధిలో పర్యవరణ పరిరక్షణ కార్యక్రమానికి హాజరై మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో సచివాలయ సిబ్బంది టెక్నికల్ అసిస్టెంట్ కొండయ్య ఫీల్డ్ అసిస్టెంట్ బోయిల్ల రాజు గ్రామపంచాయతీ టిడిపి నాయకులు ఆయకట్టు ప్రెసిడెంట్ జి వెంకట్ రెడ్డి టిడిపి నాయకులు పల్లె ఉమామహేశ్వర్ రెడ్డి బి.నారాయణరెడ్డి ఎగువ తంబళ్లపల్లె టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు

## అన్నదాన కార్యక్రమం



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్త మాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని శివారెడ్డి మృతి



లింగాల మేజర్ న్యూస్ : లింగాల మండలంలోని తాతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గవిరెడ్డి రెడ్డి శివారెడ్డి (60) గురువారం ఉదయం తెల్లవారుజామున సుమారు 5:00 గంటల సమయంలో తన ఇంటి లో ఉరివేసుకొని మరణించారు. శివారెడ్డికి కొడుకు, ఒక కూతురు సంతానం, 15 సంవత్సరాల క్రిందట భార్య ఆక్సిడెంట్ లో చనిపోయింది. కుమారునికి 10 సంవత్స రాల క్రిందట వివాహం చేయగా పెళ్లయిన కొద్ది రోజులకే విషపు గుళికలు మింగి చనిపోయాడు. తర్వాత శివారెడ్డి తన కూతురిని ముదిగుబ్బ మండలంలోని దొరిగిల్లు గ్రామా నికి ఇచ్చి వివాహం చేసినాడు. అప్పటినుండి శివారెడ్డి తన అమ్మ గంగమ్మ వద్ద ఉంటు న్నారు. శివారెడ్డికి కొన్ని రోజుల కింద గొంతు నొప్పి ఎక్కువగా వుండి ఈ గొంతు నొప్పితో ఎక్కువ ఎక్కిళ్ళు వచ్చేవి ఎక్కుళ్ళు వస్తే దాదాపు రెండు, మూడు గంటలు వచ్చే వన్నారు. శివారెడ్డి సరిగా అన్నం కూడా మింగ లేదు అన్నారు. ఇలా ఉండగా శివారెడ్డి బెంగళూరుకు వెళ్లి ఆసుపత్రి నందు చూపిం చు కోగా వాళ్లు దీనికి ఆపరేషన్ చేయాలి అని చెప్పారు. అప్పటినుంచి శివారెడ్డి ఈ వయసులో ఈ ఒంటరి జీవితంలో మళ్లీ ఆపరేషన్ చేయించుకుంటే తనను చూసుకునే దిక్కు కూడా ఎవరు లేరని చాలామందితో బాధపడుతూ ఉండేవాడు. నాకు ఆరోగ్యం బాగాలేదు మా అమ్మకు అన్నం చేసి పెట్టలేను అనే కారణంగానే గురువారం తెల్లవారుజామున తన ఇంటిలోని దూలానికి ఒక తాడుతో ఉరి వేసుకుని మరణించినాడు అని తెలిపారు. బాడీని పోస్టుమార్టం చేసి కేసు నమోదు చేసామని లింగాల పోలీసులు తెలిపారు.

# పారదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీల కౌన్సిలింగ్




కడప క్రైమ్ – మేజర్ న్యూస్ పారదర్శకత, నిబంధనలే ప్రామాణికంగా తీసుకుని పోలీస్ సిబ్బంది సీనియారిటీ ఆధారంగా కోరుకున్న చోటుకే జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ బదిలీ చేశారు. గురువారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ముగ్గురు ఏ.ఎస్.ఐ లు, 29 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 104 మంది కానిస్టేబుళ్ల కు జిల్లా ఎస్పీ కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీస్ స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సిలింగ్‌కు పిలిచారు. ముందుగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియారిటీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శించారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూపించారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు జిల్లా ఎస్పీ స్పష్టంగా వివరించారు. అనంతరం సీనియారిటీ ప్రకారం నిబంధనలు అనుసరించి సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ యావత్తూ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బదిలీల కౌన్సిలింగ్ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, డి.టి.సి ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం ఏ.ఓ జ్యోతి, సూపరింటెండెంట్ లు, సిబ్బంది, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు, వికాలాంగులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ



కలసపాడు మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని ఎగువ తంబళ్లపల్లె గ్రామ పంచాయతీలోని సింగరాయపల్లి దిగుపల్లి తంబళ్లపల్లి గ్రామాలలోని వృద్ధులకు వికలాంగులకు వారి ఇంటి వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేయడం జరిగింది ఇంటి వద్దకు వెళ్లి రేషన్ పంపిణీ చేయడంతో వృద్ధులు వికలాంగులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ వీఆర్ఏ ప్రభాకర్ డీలర్ గ్రామపంచాయతీ టిడిపి నాయకులు దాదా హయత్ ప్రజలు పాల్గొన్నారు

# చెట్లను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాంఆరోగ్యంగా జీవిద్దాం

## గ్రీనిండియా ఎలెక్ట్రికల్ షోరూం అధినేత షేక్ అన్వర్ బాష

## పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి

బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేలు పట్టణం నెల్లూరు రోడ్డు నందుగల గ్రీన్ ఇండియా ఎలక్ట్రికల్ షోరూం వద్ద ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలు ఈజీరైడ్ గ్రీనిండియా ఎలెక్ట్రికల్ షోరూం ప్రొప్రెయిటర్ షేక్ అన్వర్ బాష, పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి సంయుక్తగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగాముఖ్య అతిథిగా బద్వేలు జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని కాలుష్య నివారణకు చెట్లను నాటి బ్రతికించాలని వాహన ముల నుండి వచ్చు కాలుష్య నివారణకు ఎలెక్ట్రికల్ వాహన ములను ఉపయోగించాలని కోరారు. అన్వర్ బాష మాట్లాడుతూ అందరికీ అందుబాటులో అనుకూలమైన ధరల్లో, సర్వీసు వుండే విధంగా బద్వేలులో మొట్టమొదటి ఆర్‌టిఎ గుర్తింపు షోరూం పెట్టడం జరిగిం దని, ప్రతి ఒక్కరూ ఎలెక్ట్రికల్ వాహనములు వాడి ఇంధన ఖర్చు ఆదాచేసుకొని పర్యావరణ కాలుష్య నివారణకు తోడ్పడాలని కోరారు. సతీష్ రెడ్డి మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో పదివేల కానుగ చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడుట లక్ష్యంగా పనిచేస్తు న్నానని, ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించా లని పిలుపునిచ్చారు.




అనంతరం రోడ్డు వెంబడి కానుగచెట్లను నాటడమై నది. కార్యక్రమంలో యస్.ఎ సత్తార్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అందరికీ నార చేతి సంచులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి అరవిన్ ఫౌండేషన్ సభ్యులు, మహనీయుల ఆశయాల సాధన సమితి వ్యవస్థాపకులు బద్వేలు గురు మూర్తి, పట్టణ అభివృద్ధి సొసైటి అధ్యక్షులు నానబాల వెంక టేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఘనుమంతు రాజేష్, ఆవాజ్ కమిటి జిల్లా అధ్యక్షులు ఛాంద్ బాష, యల్ఐసి సుబ్బారావు, రసూల్, అల్లాబకాష్, టి.వి మస్తాన్,జమాల్ వల్లి, మదరసా విద్యార్థులు హాజరై చెట్లను నాటారు.



# పొలతలలో వన మహోత్సవం

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ మండలం లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం (పొలతల)) నందు. ప్రిన్సిపల్ సెక్రెటరీ, దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గురువారం నాడు ఉపాధి హామీ అధికారులచే ఆలయ పరిసర ప్రాంతంలో మామిడి చెట్లను నాటడం జరిగింది. వనమహోత్సవంలో దేవ స్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్రిష్ణ నాయక్, మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి పెండ్లిమర్రి ఏపీఓ., ఉపాధి హామీ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సిరిగిరెడ్డి రాజారెడ్డి,, దేవాలయ అర్చకులు,, సిబ్బంది, భక్తులు కార్యక్రమస్త్రలో పాల్గొనడం జరిగింది.

# వసతి గృహాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానం

కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లా పరిధిలో మైనారిటీ బాలురు మరియు బాలికల కోసం, జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చబడుతున్న వసతి గృహాలలో ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరబడుతూ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

**బాలుర వసతి గృహాలు:**

1. ప్రీ మెట్రిక్ మైనారిటీ బాలుర వసతి గృహం, కడపపట్టణం (6వ తరగతినుండి 10వ తరగతివరకు)
2. పోస్ట్ మెట్రిక్ మైనారిటీ బాలుర వసతి గృహం, శంకరాపురం, కడప (ఇంటర్మీడి యట్ మరియు ఆపై చదివే విద్యార్థుల కోసం)
3. పోస్ట్ మెట్రిక్ మైనారిటీ బాలుర వసతి గృహం, రాజంపేట పట్టణం

**బాలికల వసతి గృహం:**

పోస్ట్ మెట్రిక్ మైనారిటీ బాలికల వసతి గృహం, రాజంపేటపట్టణం

ప్రవేశానికి ఆసక్తిగల మైనారిటీ బాలురు, బాలికలు సంబంధిత వసతిగృహాల సంక్షేమ అధికారులను సంప్రదించి దరఖాస్తును సమర్పించగలరు. మరిన్ని వివరాల కోసం సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు:

**బాలుర వసతి గృహాలు:**

ప్రీ ప్రీ మెట్రిక్ మైనారిటీ బాలుర వసతి గృహం, కడప- 63010 32296
పోస్ట్ మెట్రిక్ మైనారిటీ బాలుర వసతి గృహం, కడప- 93811 44252
పోస్ట్ మెట్రిక్ మైనారిటీ బాలుర వసతి గృహం, రాజంపేట 91829 15341

**బాలికల వసతి గృహం:**

పోస్ట్ మెట్రిక్ మైనారిటీ బాలికల వసతిగృహం, రాజంపేట- 91829 15341

# ల్యాబ్ టెక్నీషియన్ కుటుంబానికి డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి పరామర్శ



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాలలో విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన రామతులసమ్మ ఆసుపత్రి ప్రముఖ చిన్నపిల్లల డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి. తీఓషట సురేష్ కుమార్తె చిన్నారి నేసే మౌనిక ఆక స్మిక మరణం చెందడం ఆమె నేత్రాలు దానం చేయడం జరిగింది. చిన్నారి మృతి పట్ల డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి సంతాపం తెపి సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఇలాంటి పుట్టెడు దుఃఖంలోనూ మరణించిన వెంటనే స్పందించి నేత్రదానం చేయడం అభినందనీయమన్నారు. కార్య క్రమంలో నల్లపురెడ్డి పల్లి ప్రాథమిక వైద్యా శాల ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్య క్షులు రాజు పాల్గొన్నారు.

# భాగ్యలక్ష్మి పారశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ కడప జిల్లా డిఎఫ్ఓ వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల రేంజ్ అధికారి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యా వరణ దినోత్సవం సందర్భంగా గురువారం పోరుమామిళ్ళ పట్టణంలోని శ్రీ భాగ్యలక్ష్మి పబ్లిక్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటించి, అందరిచే ప్రతిజ్ఞ చేపించడమైన ది. కార్యక్రమంలో భాగ్య లక్ష్మి ఆసుపత్రి వైద్యులు కార్తీక్, స్వాతి, బద్వేల్ దివ్య ఆసుపత్రి వైద్యులు క్రాంతి, దివ్య, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ సాధనకారి రంతు, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, తెలుగుదేశం మండల అధ్యక్షుడు భైరవ ప్రసాద్, ఇమామ్ హుసేన్, సీతా వెంకట సుబ్బయ్య, మాజీ సైనికులు, ఉపాధ్యాయులు ఫారెస్ట్ బీట్ అధికారులు కరుణాకర్, నారాయణ స్వామి,రామాంజినేయులు,కృష్ణయ్య, డాగ్‌స్క్వాడ్‌గురయ్య, స్ట్రైకింగ్‌ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ, శ్రీ చైతన్య కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకువాలి

## ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కడపలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ వద్ద ఆందోళన



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ఈ నెల 3వ తేదీన ప్రధాన పత్రికలల్లో నారాయణ, చైతన్య కార్పొరేట్ కాలేజ్‌లు జేఈఈ అడ్వాన్స్ ఫలితాల లలో ఇచ్చిన ప్రకటనలు అల్ ఇండియా 3 ర్యాంక్ మజీద్ హుసైన్ అండ్ 6 ర్యాంక్ అక్షత్ సేమ్ ర్యాంక్స్ సేమ్ హాల్ టికెట్ నంబర్స్. ఇద్దరు నిస్సిగ్గుగా ప్రకటించుకున్నారు. ఇంకా లోనికి వెళ్లి పరిశీలిస్తే 23,27,30, 37. 34 వ ర్యాంక్ పరిశీలిస్తే ఒకే హాల్ టికెట్ నెంబర్ పేర్లు వేరు ఇలా కూడా ఉంటాయా ఈ మోసాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి విచారణ చేయాలని, ఈ కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలు అడ్డదారిలో ఫలితాలను ప్రకటించుకోవడమే కాకుండా, ఇంకా చాలా అక్రమాలకు పాల్పడ్డారని వాటి పై విచారణ జరపాలన్నారు... సాక్షాత్తు రాష్ట్రం మంత్రిగావున్నా నారాయణ తమ విద్యాసంస్థలు తప్పుడు ప్రకటనలతో విద్యార్థులను మోసం చేస్తూన్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నారాయణ స్కూల్స్, కాలేజీ లల్లో విద్య కంటే వ్యాపరమే ప్రధాన లక్ష్యం అయిందని దానికోసం విద్యార్థుల తల్లిదండ్రులను మోసాలతో ఆకర్షించి.. ఇంటర్ బోర్డు స్కూల్ ఎడ్యుకేషన్ నిబంధనలను గాలికి వదిలేసి ఇంజనీరింగ్, మెడికల్‌కు అడ్వాన్స్ కోర్స్‌లు అంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు స్కూల్ ఎడ్యుకేషన్ నుండి కొత్త కొత్త కోర్స్‌ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ఒక్కఉమ్మడి కడప జిల్లా లోనే 40కి పైగా శ్రీ చైతన్య స్కూల్స్, రెసిడెన్షల్స్ స్కూల్స్ ఏర్పాటు చేసి సంవత్సరానికి 100కోట్ల విద్యా వ్యాపారం చేస్తున్నారని, ఇదే విధంగా రాష్ట్రం దేశవ్యాప్తంగా నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలు వేల కోట్ల విద్యా వ్యాపారం తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని, వీటిపైన సిబిఐ విచారణ జరపాలని, విద్యా వ్యవస్థను నాశనం చేసే ఈ విద్యా మోసగాళ్ళ ఆటలు కట్టాలని డిమాండ్ చేశారు. జెఈఈ అడ్వాన్స్, నీట్, ఇంటర్, పదవ తరగతి ఇలా ప్రతి ర్యాంకులను నయానో, భయానో కొనుగోలు చేయడమో, మోసం చేస్తూ ఏదోకటి ఎక్కడో ర్యాంకులు వస్తే వాటిని రాష్ట్రం అంత ప్రచారం చేసుకుంటున్నారని వీటిపైన వీరి అక్రమాలను ఒక్కొకటిగా ఆర్ఎస్ఎఫ్ బయటికి తీసి ప్రత్యేక ఆందోళన నిర్వహిస్తామని విద్యార్థుల పక్షాన, విద్యార్థుల సంక్షేమం కోసం పోరాడతాం అన్నారు.

# 12న వైఎస్‌షర్మిలా రెడ్డి కడప పర్యటన విజయవంతం చేయాలి

## డిసిసి ప్రెసిడెంట్ విజయ జ్యోతి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా, కడప డిసిసి ప్రెసిడెంట్ విజయజ్యోతి కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యాలయంలో మొక్కలు నాటారు. కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం డిసిసి. ప్రెసిడెంట్ విజయ జ్యోతి ఇందిరా భవన్, కడపలో కోఆర్డినేటర్లు, డి.సి.సి కమిటీ సభ్యులు, మండల ప్రెసిడెంట్లు, మైనారిటీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో విజయజ్యోతి మాట్లాడుతూ ఈనెల 12 గురువారం పిసిసి. ప్రెసిడెంట్ వై.ఎస్.షర్మిలా రెడ్డి కడప పర్యటన కార్యక్రమం ఐఎంఎ హాల్లో మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 5:00 వరకు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పదవులు పొందిన నాయకులతో వ్యక్తిగతంగా షర్మిలమ్మ క్షేత్ర, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో పార్టీ బలోపేతం గురించి మాట్లాడతారన్నారు. పార్టీని బల పరచాలని, గ్రామాలకు సందర్శించాలని, స్థానిక సంస్థ ఎన్నికలకు సిద్ధం కావాలని నాయకులకు సూచనలు ఇవ్వబడ్డాయి. కష్టపడి పని చేసే నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుంది. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిని పార్టీ కార్యాలయంలోకి అనుమతించరు. సమావేశంలో పిసిసి. జనరల్ సెక్రటరీ పి. మొహమ్మద్ అలీ ఖాన్, డి.సి.సి. వైస్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ పార్టీ కార్యక్రమాల గురించి వివరించారు. సమావేశంలో అసెంబ్లీ కోఆర్డినేటర్లు: కమలాపురం మీగడ అశోక్ రెడ్డి, ప్రొద్దుటూరు ఇర్ఫాన్ బాషా డి.సి.సి. వైస్ ప్రెసిడెంట్లు డా. టి. సుబ్రమణ్యం, కదిరి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు గౌస్ పీర్, అచ్యుత రాజు, సెక్రటరీ చిన వెంకటస్వామి, యూత్ కాంగ్రెస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు: విజయ్ కుమార్, సుశీల్‌కుమార్, ఎన్ఎస్‌యుఐ. జిల్లా చైర్మన్: మామిళ్ల బాబు, జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ రహమతుల్లా ఖాన్, వైస్ ప్రెసిడెంట్ నీలం, స్టేట్ మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్: ఖాదర్ ఖాన్, స్టేట్ మైనారిటీ జనరల్ సెక్రటరీలు: రఫీక్ మొహిద్దీన్ ఖాన్, కమల్ బాషా, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా చైర్మన్ పి.డి. సంజయ్‌కాంత, ఓబిసి జిల్లా ప్రెసి డెంట్ చిన్నకుళ్ళాయప్ప, కె.కె.సి. జిల్లా ప్రెసిడెంట్ వైస్‌ప్రెసిడెంట్ వెంకట రాజశేఖర్‌రెడ్డి, ఫైరోజ్‌హుస్సేన్, మండల ప్రెసిడెంట్లు పాల్గొన్నారు.



# పొలతలలో వన మహోత్సవం

పెండ్లిమర్రి,, మేజర్ న్యూస్ మండలం లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం (పొలతల) నందు. ప్రిన్సిపల్ సెక్రెటరీ, దేవాదాయ శాఖ కమిషనర్, కలెక్టర్ వారి ఆదేశాల మేర కు గురువారం ఉపాధి హామీ అధికారుల చే ఆలయ పరిసర ప్రాంతంలో మామిడి చెట్లను నాటడం జరిగింది. ఈ వన మహోత్సవంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్రిష్ణ నాయక్, మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి పెండ్లిమర్రి ఏపీఓ, ఉపాధి హామీ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు సిరిగిరెడ్డి రాజారెడ్డి, దేవాలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ వసతి గృహాలలో దోమల పిచికారి

## జూన్ 1 నుండి 30 వరకు మలేరియా మాసోత్సవం




పోరుమామిళ్ల మేజర్ న్యూస్. జూన్ నెల 1వ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరుగు మలేరియా మసోత్సవంలో భాగంగా ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వ వసతి గృహాల యందు జిల్లా వైద్య మరియూ ఆరోగ్య శాఖాది కారి డాక్టర్, నాగరాజు జిల్లా మలేరియా అధికారిని మనోరమ ఆదే శాల మేరకు సబ్‌యూనిట్ అధికారి నరసింహా రెడ్డి బద్వేల్, మరియూ పోరు మామిళ్ల పరిధిలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల యందు వసతి గృహాల విద్యార్థులకు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్‌గు నియా, మెదడు వాపు మొదలగు, అలాగే దోమకాటు వలన వచ్చు జ్వరాలు, వాటిని అరికట్టే భాగంలో ఏసీఎం 5% మందును పిచికారి చేయించారు. గురువారం పోరు మామిళ్లలోని ఎస్సీ బాలికలు, బిసి హాస్టల్, డిగ్రీ కాలేజీ మొదలగు వాటిలో ఏసీఎం 5% మందును దోమల నివారణ కుపిచికారి చేయించారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్, టి.నరసిం హారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాలల్లో చదువుకుంటున్న పేద పిల్లలు వారి ఆరోగ్య ము జాగ్రత్తగా చూసుకోవలసిన భాధ్యత అందరి భాధ్యత అని పరిసరాలు, పరిశుభ్రత పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో కలసపాడు వైద్యాధికా రులు నరసాపురం, వైద్యాధికారులు, టేకూరుపేట వైద్యాధికా రులు, ఎంపిహెచ్ఎ పురుషులు రామతీర్థం, చంద్రశేఖర్, రమణ, ఏఎన్ఎంలు అరుణ కుమారి, బీబి, నిర్మల, జోష్ణ,ఆశా కార్యకర్తలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందించడం మన బాధ్యత

## ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



పులివెందుల మేజర్ న్యూస్ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఏ. పి. హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, టీ. ఎన్.టి. యు.సి.అధికార ప్రతినిధి నల్లగారి భాస్కర్ రెడ్డి,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.వి.ప్రసాద్ తో కలిసి స్థానికఆర్.టి.ఓ.కార్యాలయ ఆవరణం నందు మొక్కలు నాటారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి అందించడం మన అందరి బాధ్యతని కమిషనర్ రాముడు అన్నారు. అనంతరం హచ్ కమిటీ షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం వాయు కాలుష్యం, ప్లాస్టిక్ కాలుష్యం, అక్రమ వన్యప్రాణుల వ్యాపారం, స్థిరమైన వినియోగం, సముద్ర మట్టం పెరుగుదల మరియు ఆహార భద్రత వంటి మన పర్యావరణం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన పెంచడానికి ఒక వేదికగా అభివృద్ధి చెందింది. ఇంకా, ప్రపంచ పర్యావరణ దినోత్సవం వినియోగ విధానాలలో మరియు జాతీయ మరియు అంతర్జాతీయ పర్యావరణ విధానంలో మార్పును నడిపించడంలో సహాయపడుతుంది.ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ క్షేత్ర స్థాయి శిక్షణ



పెండ్లిమర్రి – మేజర్ న్యూస్ ప్రకృతి వ్యవసాయ జిల్లా స్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం రెండవ రోజు గురువారం పెండ్లి మర్రి మండలంలోని చెన్నంరాజుపల్లె గ్రామంలో ఫీల్డ్ విజిట్ నిర్వహించబడింది. ఈ సందర్శనలో జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకులు, హార్టికల్చర్ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. రైతు గంగిరెడ్డి గారి పొలంలో ఏర్పాటు చేసిన ఏ గ్రేడ్ ప్రకృతి వ్యవసాయ మోడల్, ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ ఫీల్డ్, ఏ.టి.యం మోడల్ విత్తన కార్యక్రమాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలిం చారు. ఈ మోడల్స్ ద్వారా రైతుల ఆర్థిక స్థితి మెరుగవడమే కాకుండా, నేల ఆరోగ్యం, నీటి వినియోగం, పంటల వైవిధ్యం వంటి అంశాల్లో ప్రకృతి వ్యవసాయం చూపిస్తున్న ముందడుగును వారు గుర్తించారు. విజిట్ సందర్భంగా బృందం సాయంతో ద్రవ జీవా మృతం, ఘన జీవామృతం తయారీ, సీడ్ పెల్లెటైజేషన్ వంటి కీలక జీవ ఉత్ప్రేరకాల తయారీపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. ఈ ప్రదర్శనల ద్వారా అధికారులు తగిన అవగాహన పొందటంతో, తమ నియోజక వర్గాల్లోని రైతు సేవా కేంద్రం ఇంచార్జులకు శిక్షణ ఇవ్వ గలిగే స్థాయికి చేరుకున్నారు. అదనంగా మహిళా సభ్యులతో నిర్వ హించిన సమా వేశంలో ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్య మరియు ఆర్థిక లాభాలపై చర్చించబడింది. ఈ తరహా ఫీల్డ్ విజిట్లు కార్యనిర్వాహకుల నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడడంతో పాటు ప్రకృతి వ్యవసాయంలో స్థిరమైన మార్పుకు దారితీయనున్నాయని అధికారులు అభిప్రాయ పడ్డారు. కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి సుభాషిణి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, అదనపు డిపిఎం వసంత కుమారి, థీమాటిక్ లీడ్ సురేష్ బాబు పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

పులివెందుల మేజర్ న్యూస్ ప్రతి సంవత్సరం జూన్ 5 ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపు కుంటారు. కార్యక్రమంలో భాగంగా గురువారం పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి మార్గాలు అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. పోటీలలో ప్రతమ స్థానం గెలుపొందిన విద్యార్థి విద్యార్థునులకి ఇంచార్జి అసోసియేట్ డీన్ డా.జయమ్మ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డా. జయమ్మ ప్లాస్టిక్ కాలు ష్యం అంతం చేయడానికి మార్గాలు, ప్లాస్టిక్



కాలుష్య పరిష్కారానికి మొదటి అడుగు ప్లాస్టిక్ వాడకాన్ని ఎలా తగ్గించాలో నేర్చుకోవడం చాల అవసరమని తెలియజేసారు, మన భూమిని పరిశుభ్రమైన ప్రదేశంగా ఉంచడానికి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి, వ్యర్థాలను సరిగ్గా రీసైక్లింగ్,పునర్వి నియోగం పద్ధతులను ఉపయోగించి కాలుష్యాన్ని తగించవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.రాజేష్, ఇ.ఆర్ నజ్మా హఫీజా, డా.జాకీర్ బాషా, ఇ.ఆర్. యన్వి. సుబ్బా రెడ్డి, డా. రాజశేఖర్, బి. మాధవీలత పాల్గొన్నారు కాలేజీ లోని జామున్ ప్లాంటేషన్ ఫీల్డ్‌లో నేరుడు మొక్కలను విద్యార్థుల చేత నాటించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# రిమ్స్ కార్మికులకు నెల మొదటి వారంలోనే జీతాలను చెల్లించాలి

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ నెల ప్రారంభంలో ఇవ్వాల్సిన జీతాలు సకాలంలో చెల్లించక పోవడం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వారికి రావలసిన జీతాలను ల మొదటి వారంలోనే చెల్లించాలని, రాయలసీమ ట్రేడ్ యూనియన్ నగర కార్యదర్శి మడగలం ప్రసాద్ కోరారు. గురువారం తన కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రిమ్స్ నందు పనిచేస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు అందక ఇంటి బాడుగలు, కరెంటు బిల్లులు, పిల్లల స్కూలు, ఆటోల ఫీజులు, డ్వాక్రాలు చెల్లింపులు, వ్యక్తిగత ఈఎంఐలు తదితర చెల్లింపులలో తీవ్ర జాప్యం జరుగుతుందని విటి వలన అవమానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వారికి రావలసిన డబ్బులను నెల మొదటి వారంలోనే చెల్లిస్తే! వారు చెల్లించవలసిన వారికి సకాలంలో చెల్లించే వెసులుబాటు ఉంటుందని ఆయన తెలిపారు. గతంలో రిమ్స్ లో పని చేస్తున్న




సిబ్బందికి బాడుగ ఇళ్లను కూడా బాడుగలకు ఇచ్చేవారు కాదని, ఇప్పుడు మళ్లీ అలాంటి స్థితి వచ్చిందని గుత్తేదారులు దీనిని గమనించి కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని లేని పక్షాన సంబంధిత అధికారులకు తెలియజేసి రిమ్స్ నందు కార్మికులతో ఆందోళన చేపట్టాల్సి ఉంటుందని అయన తెలియజేశారు.

# ఎంపీ రమేష్, సురేష్ నాయుడులపై దుష్ప్రచారం మానుకోవాలి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మండల పరిధిలో పోట్లదుర్తి గ్రామ అభివృద్ధికి ఎంపీ రమేష్ ఆయన సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి సురేష్ నాయుడుల ఎంతోదోహదపడుతున్నారని అలాంటి వారిపై కొందరు పనికట్టుకోని కొందరు దుష్ప్రచారం చేయడం మానుకోవాలని ఆ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ బాలముని, ఎంపీ టీసీ శివ ప్రతాప రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రప్ప గ్రామస్తుడు నాగరాజు తెలియ జేశారు. గురువారం గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణంలో ఉన్న కళ్యాణ మండపంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని రోజులుగా గ్రామంలో ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానం సంబంధించి కొందరు పని కట్టుకొని రాద్ధాంతం చేస్తున్నారన్నారు సీఎం రమేష్ నాయుడు తన సోదరుడు ఎంపీ రమేష్ నిధుల కోట కింద దేవాలయమునకు సంబంధించి అభివృద్ధి పనుల్లో నిమిత్తం ప్రహరీ నిర్మిస్తున్నారన్నారు. ఆక్రమణ చేశారంటూ కొందరు ప్రహరీ పనులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఈ గ్రామం అభివృద్ధిలో జాతీయ అవార్డులు కూడా పొందిం దన్నారు. సురేష్ నాయుడు సహకారంతోనే గ్రామంలో అభివృద్ధి జరుగు తుందని సూచించారు. ఇప్పుడు కూడా ఆలయం స్థలం ఆక్రమణ గురి కాకుండా ఉండేందుకు ఉన్న స్థలంలోనే చుట్టూ ప్రహరీ నిర్మించాలని గ్రామస్తుల సూచన మేరకు సురేష్ నాయుడు నిధులు మంజూరు చేయించుకుని జిల్లా కలెక్టర్ , దేవదాయ శాఖ అధికారుల అనుమతి తోనే పనులు చేపడుతున్నారు .కానీ దీన్ని కూడా కొందరు వారి స్వలాభం కోసం రాద్ధాంతం చేస్తూ అడ్డుకునే ప్రయత్నం చేశారన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలి

## ఫారెస్ట్ డిఆర్ఓ అన్వర్ హుస్సేన్... ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుచరిత



దువ్వూరు, మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని వనిపెంట ఫారెస్ట్ డిఆర్ఓ అన్వర్ హుస్సేన్, నీలాపురం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సుచరిత తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం వనమహోత్స వం సందర్భంగా వినీతకుమార్ ఐఎఫ్ఎస్, డీఎఫ్ఓ కడప ఆదేశాల మేరకు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా దువ్వూరు మండల పరిధిలోని నీలాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రెండు వందలు మొక్కలు నాటే కార్యక్రమంలో అన్వర్ హుస్సేన్ ,సుచరితలు పాల్గొన్నారు. చుట్టు పక్క గ్రామాల ప్రజలకు మొక్కలు పంపి ణీ చేశారు. ఫారెస్ట్ ఆఫీసర బీట్ లింగారెడ్డి, మైదుకూరు నియోజవర్గ రైతు అధ్యక్షుడు కార్పప రెడ్డి సంజీవరెడ్డి, దువ్వూరు టిడిపి నాయకుడు పాపినేని రాంబాబు, ఈ.సి ఇందిరా ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గోరంట్ల రాఘవ, డాక్టర్ మల్లేష్, ముడుమాల బాలరెడ్డి, నరసిం హులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

వేంపల్లె, మేజర్ న్యూస్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని చెప్పారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు తల్లి పేరుతో ఒక మొక్క నాటి సంరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్ర రెడ్డి, లక్షిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, రంగారెండ్డి, ప్రసాద్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు



దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ జనసేన నాయకు లు డాక్టర్ హరీష్ జీవీ రమణ, శోక్కం మల్లి కార్జున ఎస్సి మోర్చా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ముద్ది శివకృష్ణ,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రవి యాదవ్ ప్రసాద్ వెంకటేష్ చరణ్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# చెట్లను నాటుదం - పర్యావరణ పరిరక్షిద్దాం

## డాక్టర్ జె.వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్



బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ చెట్లను నాటుదము పర్యావరణ పరిరక్షిద్దాం అంటూడాక్టర్ జె.వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు. నేడుప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు హరి తంధ్రలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు బద్వేల్ మండలం వనంపుల సచివాలయం, ఆష్మాన్ ఆరోగ్య మందర్ నందు చెట్లు నాటే కార్యక్రమం జరగండమైది, అనంతరం యోగంధ్రలో డాక్టర్ జె. వినయ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమీక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి వారు మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత , పచ్చని చెట్ల వలన మనకు ఎన్నో లాభాలు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ చెట్లు నాటి సంరక్షించవలసిన బాధ్యత అని పేర్కొన డమైనది. మన ఆరోగ్యంగా ఉండాలంటే ఈ రోజుల్లో యోగా చేయ డము ఎంతో ముఖ్యమని దీని వలన మనకు అసంక్రమణ వ్యాధులు అయినటువంటి బీపీ షుగర్ మొదలగు వ్యాధులు నివారణ చేసుకునే దానికి ఎంతైనా ఆవశ్యకత ఉన్నదని పేర్కొన్నమైనది అంనతరము ప్రజా ప్రతినిధులు మరియు ఉపాధిహామీ పథకం సిబ్బంది ఆరోగ్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జోష్ణ గారు యోగా కార్యక్రమంలో చేపించడమైనది. కార్యక్రమంలో డాక్టర్ జె వినయ్‌కుమార్ మెడికల్ ఆఫీసర్, హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెం గయ్య ఉపాధి పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉపాధి హామీ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అభినవ అంబేద్కర్ డాక్టర్ వెంకట స్వామి

## దక్షిణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి ఎన్.డి.అజయ్ ప్రసన్న

కడప టౌన్ మేజర్ న్యూస్ : రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్య నిర్వా హక అద్యక్షులు డాక్టర్ ఎం. వెంకట స్వామి అభినవ అంబేద్కర్ అని ఆ పార్టీ దక్షిణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి ఎన్.డి అజయ్ ప్రసన్న అభివర్ణించారు. గురువారం బెంగళూరులోని అంబేద్కర్ భవన్‌లో ఆ పార్టీ ఆద్వర్యంలో డాక్టర్ వెంకట స్వామి 71వ పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. దీనికి ఏపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవ్వాజి ఫణీంద్ర కుమార్, రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వై. రమేష్ బాబుతో కలిసి అజయ్ ప్రసన్న బుకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అజయ్ ప్రసన్న మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని కొనసాగించే విధంగా జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు తమ జాతీయ నాయకులు వెంకట స్వామి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్నో ఉద్యమాలకు నిలువెత్తు నిదర్శనం డాక్టర్ ఎం. వెంకట స్వామి అని పేర్కొన్నారు. ఈయన జన్మదిన



వేడుకల్లో పాల్గొనడం తమ అదృష్టంగా బావిస్తున్నా మన్నారు. ఆయన ఆదేశాల మేరకు దక్షిణ రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేసి గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్ళడమే తమ లక్ష్యమన్నారు

# మత సామరస్య ప్రతికగా బక్రీద్ పండుగ

## చైర్ పర్సన్ మార్పురి మేరి

కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం పట్టణ ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో మత సామరస్య ప్రతీకగా బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని మునిసిపల్ చైర్ పర్సన్ మార్పురి మేరి తెలియచేశారు. స్థానిక మునిసిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంఆమె మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం ప్రార్థన ప్రదేశాలలో తగిన పారిశుధ్య ప్రమా ణాలు పాటించాలని తాగు నీటిని ఏర్పాటు చేయాలని ఆమె తెలియ చేశారు. ఈ సమావేశంలో పట్టణంలోని ముస్లిం,హిందూ,క్రైస్తవ మత పెద్దలు సబ్ ఇవిద్య సాగర్, డిప్యూటీ తహసిల్దార్ అహల్య పాల్గొన్నారు. పోలీస్, రెవెన్యూ,మునిసిపల్ విభాగముల వారు తగు సదుపాయములు కల్పించాలని మత పెద్దలు కోరారు. మునిసిపల్ కమీషనరు పగడాల జగన్నాథ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా గోవధ పూర్తిగా నిషేధమని ఆవులు, దూడలు, ఒంటెల మాంసాలు విక్రయించుట, సంహరించుట, తరలించుట పూర్తిగా చట్ట వ్యతి రేకమని అటువంటి



చర్యలలో పాల్గోన్నవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని తెలియచేశారు. సమావేశము నందు శానిటరీ ఇబాల నరసింహులు, శానిటరీ సేక్రేటరీలు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కామసముద్రం గ్రామపంచాయతీలోని కమ్మవారిపల్లె దగ్గర ఉన్న శివాలయం గుడి ఆవరణంలో యందు బ్లాక్ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అక్కడ సుమారుగా 500 మొక్కలు నాటడం జరిగిందన్నారు. కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన అన్నారు. కాలుష్యవి నివారణ కోసం, మరియు ఆక్సిజన్ కోసం, వర్షాలు రావాలన్న, ఎక్కడ ఖాళీ ప్లేస్ ఉన్న అక్కడ మొక్కలు నాటి మన పర్యావరణాన్ని మనం కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సర్పంచ్, యమ్మనూరు విశ్వనాథరెడ్డి, మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మనందరి పైన ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఇవాళ పర్యావరణంలో జరిగే మార్పుల వల్ల అనేక ప్రమాదాలు నష్టాలు జరుగుతున్నాయి. వీటిని కాపాడే బాధ్యత మన అందరు పైన ఉందని ఆయన అన్నారు. కనీసం ప్రతి ఒక్కరూ ఒక్క మొక్కైనా నాటి పర్యా వరణాన్ని కాపాడుదాం అని ఆయన పిలుపునిచ్చారు. పంచాయతి సెక్రటరీలు, ఉపాధి హామీ, ఏపీఓ గంగరాజు మరియు పోతిరెడ్డి,వెంకటనారాయణ రెడ్డి, కన్వీనర్, దేవి రెడ్డి గురివి రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, మాధవరెడ్డి, వెంకట నారాయణ రెడ్డి, గ్రామ ప్రజలు,ఉపాధి హామీ శ్రామికులు పాల్గొనడం జరిగిందన్నారు.

# పంట సాగులో అధిక దిగుబడులుసాధించాలి

## వనిపెంట కెవికె కోఆర్డినేటర్ డాక్టర్ బాలకృష్ణ



రాజుపాళెం,మేజర్ న్యూస్: తక్కువ పెట్టుబడులతో పంట సాగులో అధిక దిగుబడులు సాధించాలని వనిపెంటకెవికె కోఆర్డినేటర్ డాక్టర్ బాలకృష్ణ రైతులకు సూచించారు గురువారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా టంగుటూరు,రాజుపాళెం, తొండలదిన్నె గ్రామాల్లో రైతులతో గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామ సభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ పంట సాగులో సమగ్రసస్య రక్షణలు మేలైన వంగడాలతో పంటల సాగు నీటి ప్రయోజనాలు ఎరువుల యాజమాన్యం తదితర అంశాలపై రైతులకు సమగ్రంగా వివరించారు జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ సుబ్బరాయుడు, శ్యాం ప్రసాద్ ఉమా కాంత మాట్లాడుతూ జొన్న మొక్కజొన్న కొర్రల్లో మేలైన రకాలు నీటియాజమాన్య పద్ధతులను తెలియజేశారు ప్రొద్దుటూరు పశువైద్య కళాశాలఅసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పృధ్విధర్ రెడ్డి మాట్లాడుతూ పశువుల్లో అధిక పాల ఉత్పత్తి పోషణ వ్యాధి నిరోధక టీకాలు తదితర విషయాలను తెలిపారు మండల వ్యవసాయ అధికారి శివరామ కృష్ణారెడ్డి ప్రభుత్వ పథకాలు రైతులకు అందిస్తున్న సబ్సిడీ పనిముట్లు తదితర విషయాలను సమగ్రంగా వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## ఏపీ బయోడైవర్సిటీ బోర్డు కోఆర్డినేటర్ ఖాదర్ వల్లి

పెండ్లిమర్రి మేజర్ న్యూస్ రేపటి తరానికి అందమైన ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలంటే పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా భావించాలని ఆంధ్ర ప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు చిత్తూరు, అన్నమయ్య, వైయస్సార్ కడప జిల్లాల సమన్వయకర్త ఖాదర్‌వల్లి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయ బొటానికల్ గార్డెన్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉదయం ' ప్రపంచ పర్యవరణ దినోత్సవం' సందర్భంగా గార్డెన్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఖాదరవల్లి మాట్లాడుతూ భూమి, నీరు , గాలి ఉండాలంటే ప్రజల అలవాట్లలో, ఆలోచనల్లో మార్పులు రావాలన్నారు. ఆచార్య మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బయోడైవర్సిటీ బోర్డ్ ఆధ్వర్యంలో ఎర్రచందన మొక్కల పెంపకము పర్యవేక్షణ జరుగుతోందన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఇకపై నిత్య జీవితంలో ప్లాస్టిక్ వస్తువులు వినియోగించబోమని ప్రతిజ్ఞ చేశారు. విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగ డీన్ ప్రొఫెసర్ వై సుబ్బరాయుడు, మాజీ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రారెడ్డి, జర్నలిజం అధ్యాపకులు డాక్టర్ తుమ్మలూరు సురేష్ బాబు, బోటనీ అధ్యాపకులు డాక్టర్ రాజగోపాల్ రెడ్డి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిహెచ్ వెంకటేష్, డాక్టర్ బాబు స్కాలర్లు పాల్గొన్నా.

# మొక్కలు నాటిన ఎంపీపీ, టిడిపి మండలాధ్యక్షులు

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారి మఠం మండల సోమిరెడ్డి పల్లె పంచాయతీ పరిధిలోని కస్తూరిబా పాఠశాల నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మంగారి మఠం మండల ఎంపీపీ చిలేకాంపల్లె వీర నారాయణ రెడ్డి మరియు బ్రహ్మంగారి మఠం మండల టిడిపి అద్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి , ఎంపీడీవో వెంగముని రెడ్డి మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. అలాగే మండలంలోని ప్రతి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు చెట్లు నాటారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపల్ అనూష,ఏపీఓ హరి,ఏపిఎం ఓబులేస్,పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్, వ్యవసాయ సహాయకులు సాయి, రామజ్యోతి, దస్తగిరి, జూనియర్ అసిస్టెంట్ సుజనేంద్ర టిడిపి సీనియర్ నాయకులు ఎస్.ఆర్ శ్రీనివాసులరెడ్డి,పూజ శివయ్య,



రాష్ట్ర కాపు నేత మల్లేపల్లి టిడిపి నాయకుడు పోతులూరయ్య , సాంబ శివరెడ్డి, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,మేకల సుధాకర్, నాగయ్య యాదవ్ , సచివాలయ మరియు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా రెడ్డి జోగి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మిద్దె మురళి



తొండూరు, మేజర్‌న్యూస్ : తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ని టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె మురళి జోగి రెడ్డి నివాసంలో కలిసి దృశ్యాలు వద్ద సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మిద్దే మురళి మాట్లాడుతూ ప్రజా సేవలో నిరంతరం ఉంటూ అభివృద్ధే తన లక్ష్యం గా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న మన ప్రియతమలి నాయకుడు,నిత్య ప్రజా సేవకుడు, తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ,ఉన్నత పదవులు చేపట్టాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకాల పేరుతో వ్యాపారం చేస్తున్నా పట్టించుకోని విద్యాశాఖ అధికారులు

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు పేరుని అడ్డుపెట్టుకొని విద్యార్థులను,విద్యార్థుల తల్లిదండ్రుల పైన బారం మోపి వేల,లక్షల రూపాయలు దోచుకుంటున్నారని ఒక జిల్లాలోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో పుస్తకాల పేరుతోనే కోట్ల రూపాయలు దోపిడీ చేస్తూ, అధికంగా ఫీజులు తీసుకుంటూ ఎంతోమంది విద్యార్థుల ప్రాణాలను కూడా ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అయినప్పటికీ కూడా రాష్ట్ర మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం ఏ మాత్రం వారిపై చర్యలు తీసుకోవడం రహస్యం ఏమిటో అని వారన్నారు. అలాగే కార్పొరేట్ విద్యాసంస్థల శక్తులకు , ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు కొమ్ము కాస్తూ కాయదం జరుగుతుందని వారన్నారు. విద్యాసంస్థల్లో ఎలాంటి వసతులు లేకుండా కూడా అన్నీ మా వద్ద ఉన్నాయి మా పాఠశాలలు గొప్పవని విద్యార్థులు తల్లిదండ్రుల ను మోసం చేసే విధంగా ఈరోజు చైతన్య,నారాయణ వంటి విద్యాసంస్థలు తయారయ్యాయి. ఇప్పటికైనా కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి జిల్లాలోని అన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలో చేపడతామని వారి డిమాండ్ చేశారు.

# కొనుగోలుదారులకు నాణ్యమైన దుస్తులు అందించాలి

### వేంపల్లి సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: కొనుగోలుదారులకు నాణ్యమైన దుస్తులు అందించాలని వేంపల్లి సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తెలిపారు. స్థానిక పులివెందుల రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ లైఫ్ స్టైల్ వస్త్ర దుకాణాన్ని వేంపల్లి సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ప్రారంభించారు. నాణ్యతతో కూడిన వస్త్రాలు సరసమైన ధరలతో ప్రజలకు అందించి ప్రజల్లో మంచి పేరు సంపాదించి ప్రజల మన్ననలు పొందాలని షాపు యజమాని రియాజ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె జెడ్పిటిసి షబ్బీర్ వలి, వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగ కార్యదర్శి కసిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ ఏపీడబ్ల్యుయుజే అధ్యక్షుడు భూమిరెడ్డి వెంకటేష్ ఘనంగా జన్మదిన వేడుకలు



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ జర్నలిస్టుల యూనియన్ ఏపీడబ్ల్యుజే అధ్యక్షుడు భూమిరెడ్డి వెంకటేష్ జన్మదిన వేడుకలు ఘనంగా అభిమానులు ఘనంగా నిర్వహించారు. బద్వేల్ పట్టణంలో సీనియర్ జర్నలిస్టు వెంకటరమణ ఆధ్వర్యంలో మైదుకూరు రోడ్డులోని శ్రీ సత్య టౌన్ షిప్ కార్యాలయం నందు కార్యాలయం నందు గురువారం ఘనంగా ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరి వెంకటరమణ సత్య టౌన్ షిప్ సముద్రాల సుబ్బారావు మిత్ర బృందం ఆధ్వర్యంలో భారీ కేకను ఏర్పాటు చేశారు. కేకు కటింగ్ అనంతరం అధ్యక్షుడు వెంకటేష్ నుఆయన మిత్రబృందం భారీ గ జమాలతో సన్మానం చేసి శాలవాలు కప్పి అభినందనలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జన్మదిన వేడుకల కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కే.వీ.సుబ్బారావు మాజీ మార్కెట్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ నాగేంద్ర స్టూడియో అధినేత వెంకట నాగేంద్ర. పబ్బతి సత్యం పెద్దిష్ రెడీమేడ్ అధినేత సుధాకర్ నరసింహ అనిల్ ప్రింటర్ అధినేత అనిల్ రాజు సీనియర్ రిపోర్టర్ ఆవుల కిషోర్ జర్నలిస్ట్ గురునాథ్ వైసిపి నాయకుడు కేశవరెడ్డి వార్త రామయ్య తదితర అభిమానులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# అకారణంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ధర్నా నిర్వహించిన సిఐటియు




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: కడప నగరము జి జి హెచ్ నందు పనిచేస్తున్న శానిటేషన్ సూపర్వైజర్, ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్ ను అకారణంగా తొలగించడాన్ని నిరసిస్తూ, కార్మికులను ఇబ్బందులు గురిచేస్తున్న సుబ్బరాయుడు బాలనారాయణరెడ్డి లను అరెస్ట్ చేయాలని కడప పాత బస్టాండ్ వద్ద సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ ముఖ్యంగా డిప్యూటీ సీఎం గారు రిమ్స్ కు వచ్చినప్పుడు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. వాటిని దృష్టిలో పెట్టుకొని %ూ%1, ఎక్విస్ట్ యాజమాన్యం అని చెప్పుకుంటున్న సుబ్బరాయుడు, బాల నారాయణరెడ్డిలు కార్మికులను తొలగించడం దుర్మార్గమని తెలిపారు. సమస్యలు ఉంటే అధికారులకు చెప్పుకోవడం ఆనవాయితని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో డిప్యూటీ సీఎం గారికి వినతి పత్రం అందజేశారు. ఆ ఉద్దేశంతో కక్షగట్టి ముగ్గురిని తొలగించడం సరైంది కాదన్నారు. తొలగించిన కార్మికులనువిధులకు తీసుకోవాలని అనేకసార్లు డిప్యూటీ కలెక్టర్ గారికి, కలెక్టర్ గారికి జెసి గారికి వినతి పత్రాలు అందజేస్తామన్నారు. జిల్లా అధికారులు స్పందించిన ఏ వన్ ఎక్విస్ట్ మేనేజ్మెంట్ పరిధిలో సబ్ కాంట్రాక్ట్ ర్ స్పందించకపోవడం దారుణమని తెలిపారు. తప్పని పరిస్థితుల్లోనే ఆందోళన నిర్వహించాల్సి వచ్చిందని తెలిపారు. అంతేకాకుండా పీఎఫ్ ,ఈఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదని ఆరోపించారు. 549 ప్రకారం 16,000 ఇవ్వాల్సి ఉండగా కొందరికి 10,000, మరికొందరికి 12403/ రూపాయలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. ఇచ్చే వేతనంలో కార్మికుల ద్వారానే ఈఎస్ఐ పిఎఫ్ మొత్తం డబ్బులు కట్ చేస్తున్నారని తెలిపారు. ఈ విషయాల పైన అనేకసార్లు రిమ్స్ అ మేనేజ్మెంట్ కు తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్పందించకపోగా కక్షపూరితంగా %ూ%1, ఎక్విస్ట్ మేనేజ్మెంట్ అని చెప్పుకుంటున్న బాల నారాయణ రెడ్డి , సుబ్బరాయుడులు కార్మికులను ఇబ్బంది పెట్టడం సరైనది కాదన్నారు .కనుక తొలగించిన శానిటేషన్ సూపర్వైజర్ ను , ఇద్దరు సెక్యూరిటీ గార్డ్స్ ను విధులకు తీసుకోవాలని డిమాండ్ చేశారు . వెంటనే జిల్లా అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. విధులకు తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు

### జడ్పిటిసి కార్యాలయంలో కేకులు కట్ చేసి సంబరాలు



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ఎర్రగుంట్ల మండల జడ్పిటిసి సభ్యులు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తమ్మిశెట్టి బాలయ్య పుట్టినరోజు వేడుకలు సందర్భంగా గురువారం ఎర్రగుంట్ల పట్టణంలోని జడ్పిటిసి కార్యాలయంలో వైఎస్ఆర్ సీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకుంటున్న జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య తో స్నేహితులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యుడు తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా మన్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి సారధ్యంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఏనుగుల దాడి నుండి ప్రజలను కాపాడండి

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

వేంపల్లి, మేజర్‌న్యూస్: ఏనుగుల దాడి నుండి ప్రజలను కాపాడాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలి కాలంలో రాష్ట్రంలో ఏనుగుల భీభత్సం ఎక్కువైందని, అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, పంట నష్టం ఎక్కువగా జరుగుతోందని ఆవేదన వెలిబుచ్చారు. ఆహారం,నీటి కొరత తదితర కారణాల వల్ల అడవులలో వుండాల్సిన ఏనుగులు సమీపంలోని గ్రామాల్లోకి రావడం, పంటలు ధ్వంసం చేయడం, మనుషులను చంపడం ఎక్కువైంది అన్నారు. చిత్తూరుజిల్లా, ఐరాల మండలం నాగం వాండ్లపల్లి వద్ద బుధవారం గణపతి అనే రైతు పొలాన్ని ఏనుగులు ధ్వంసం చేయడమే కాకుండా ఆయనను కూడా చంపివేశాయి.ఈ దుర్ఘటనలు చిత్తూర్,అన్నమయ్య,విజయనగరం జిల్లాలలో తరచుగా జరుగుచున్నాయి.రైతులు కంటి మీద కునుకు లేకుండా అన్నారు. కర్నాటక నుండి తెచ్చిన కుంకీ ఏనుగులు ఏమయ్యాయో తెలియకుండా వుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర,వికసిత ఆంధ్ర డైలాగులు మాని ఏనుగుల దాడి నుండి ప్రజలను కాపాడాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

**పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత**

పర్యావరణాన్ని పరిరక్షించు కోవడం మనందరి ప్రథమ కర్తవ్యం అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు.రోజు రోజుకూ పర్యావరణ కాలుష్యము ఎక్కువై పోతోందని ,దీనిని నివారించక పోతే మానవ జాతి మనుగడ ప్రమాదం లో పడుతుందని ఆయన అన్నారు.